జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 16-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 73 పేజీలు: 8 వెల : రూ.7



* తొలుత అరసవల్లి సూర్యనారాయణ స్వామి దర్శనం
* ఎస్పీ కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం
* కార్యాలయంలోకి ఆహ్వానం పలికిన జిల్లా పోలీసు అధికారులు
* 12.20 గంటలకు బాధ్యతల స్వీకరణ
* పుష్పగుచ్ఛమందించిన ఏఎస్పీలు
* ఎస్పీగా శ్రీకాకుళం నుంచే ప్రస్థానం
* రైతు కుటుంబం నుంచి ఐపీఎస్ వరకూ..
* గంజాయిపై ఉక్కుపాదం మోపుతా
* ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచుతా
* సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తా
* నేర రహిత జిల్లాగా మారుస్తా
* మీడియా సమావేశంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి

## జిల్లా ఎస్పీగా మహేశ్వరరెడ్డి...
# బాధ్యతల స్వీకరణ

4లో

## ఆస్తి కోసం..
# పెద్దమ్మ హత్య



* హిరమండలం మండలంలో ఘటన
* పోలీసుల అదుపులో నిందితుడు

**హిరమండలం, జులై 15 (వార్త):** ఆస్తి కోసం వరుసకు పెద్దమ్మనే హత్య చేసిన సంఘటన హిరమండలం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్ ఇచ్చిన వివరాలు మేరకు మహాలక్ష్మీపురం కాలనీకు చెందిన కోనారి నరసమ్మ (86)కు, చెల్లి కొడుకు తోణంగి లక్ష్మణరావుకు నిత్యం ఆస్తి వివాదాలు జరుగుతుండేవి. కోనారి నరసమ్మకు చెందిన 20 సెంట్లు భూమిని తన పేరు రాయాలంటూ గత కొద్ది రోజులుగా గొడవ పడుతుండేవాడు. ఆదివారం సాయింత్రం వివాదం ముదిరి వరుసకు పెద్దమ్మైన నరసమ్మకు బలంగా కొట్టడంతో స్పృహ తప్పి పోయింది. దీంతో ఆమెను ఆసుపత్రికి ఆటోలో తరలిస్తుండగా మృతి చెందింది. ముద్దాయి తల్లి తోణంగి అమ్మన్న ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి.నారాయణ స్వామి కేసు నమోదు చేసినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. గ్రామంలో విచారణ చేశామని, ముద్దాయిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు. మృతదేహాన్ని శవపంచనామా కోసం పాతపట్నం సిహెచ్‌ఓకు తరలించామన్నారు.



## శాఖల సమన్వయంతోనే..
# అభివృద్ధి

* సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
* తనను కలిసేందుకు వచ్చేవారు పూలదండలు తేవద్దు
* కార్యకర్తల ప్రేమాభిమానాలే పదివేల పూలదండలతో సమానం
* రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు
* డీఆర్డీఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్షా



**టెక్కలి, జులై 15 (వార్త):** ప్రజలకు పారదర్శక పాలన అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.. ప్రభుత్వంలో శాఖల సమన్వయంతో పని చేయాలి.. అప్పుడు అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరుతాయి.. అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం కోటబొమ్మాళి మండలంలోని నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో డీఆర్డీఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన పంటలకు, పశు పోషణ ప్రోత్సాహానికి నూరు శాతం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. తనను కలిసేందుకు వచ్చేవారు శాలువాలు, పూలదండలు, పుష్పగుచ్ఛాలు వంటివి తీసుకురావద్దని సూచించారు. కార్యకర్తల ప్రేమాభిమానాలే పదివేల పూలదండలతో సమానమని అచ్చెన్నాయుడు అన్నారు.

## జమ్మూకాశ్మీర్‌లో
# ఉగ్రదాడి

* సిక్కోలు జిల్లాకు చెందిన ఆర్మీ హవల్దార్ మృతి
* కన్నీరుమున్నీరవుతున్న కుటుంబం
* వల్లభరాయుడుపేటలో విషాదం

**నందిగాం/టెక్కలి, జులై15 (వార్త):** జమ్మూకాశ్మీర్ పరిధిలోని అనంతనాగ ప్రాంతంలో సోమవారం ఉదయం జరిగిన ఉగ్రవాదుల దాడుల్లో శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం వల్లభరాయుడుపేట గ్రామానికి చెందిన ఆర్మీ హవాల్దార్ సనపల జగదీశ్వరరావు ప్రాణాలు కోల్పోయాడు. ఈవిషయాన్ని ఆర్మీ అధికారులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది. జగదీశ్వరరావు 2003లో ఆర్మీ జవాన్‌గా విధుల్లో చేరారు. ప్రస్తుతం జమ్మూకాశ్మీర్‌లో హవల్దార్‌గా పనిచేస్తున్నారు. ఉగ్రవాదులను ఏరివేసే క్రమంలో ఎదురుదాడుల్లో మృతి చెందారు. ఆర్మీ అధికారుల నుంచి సమాచారం రావడంతో తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, నారాయణమ్మ, భార్య సమత, కుటుంబ సభ్యుల విషాదంలో మునిగిపోయారు. జగదీశ్వరరావుకు భార్య సమతతోపాటు ఇద్దరు కుమార్తెలు మోక్షప్రియ(8), దీక్షిత(6) ఉన్నారు. సమత నందిగాం మండలం దిమిలాడ సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తోంది. భర్త మరణవార్త విని ఆమె బోరున విలపిస్తూ టెక్కలి నుంచి వల్లభరాయుడుపేటకి చేరుకున్నారు. గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. జగదీశ్వరరావు సోదరుడు విఘ్నేశ్వరరావు కూడా ఆర్మీ ఉద్యోగి. జగదీశ్వరరావు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు వచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.



## 103 మందికి నేత్ర పరీక్షలు

**మందస, జులై 15 (వార్త):** మందస పట్టణంలోని సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య శిబిరం జరిగింది. శ్రీకాకుళానికి చెందిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నేత్ర వైద్య సహాయకురాలు చల్లా గిరిజ 103 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 42 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి, ఉచితంగా నిర్వహిస్తున్నట్టు క్యాంప్ ఇన్చార్జ్ టి.రామారావు చెప్పారు. పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారికి మంచినీరు, మజ్జిగ, పులిహోర అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ వూన్న ఈశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

# శివారు భూములకు నీరందిస్తాం

*** ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

*** వంశధార ఎడమ కాలువ నీరు విడుదల**



**నరసన్నపేట/జలుమూరు, జులై15 (వార్త):** నరసన్నపేట మండలం పెద్దదూగం దగ్గర వంశధార ఎడమ కాలువలో సాగునీటిని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాలువలు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. ఈ ఏడాదికి వాటిని తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి 36 వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. శివారు భూములకు సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నరసన్నపేట మండల అధ్యక్షుడు శిమ్మ చంద్రశేఖర్, వెలమల రాజేంద్ర, బగ్గు గోవిందరావు, మెండ రాంబాబు, గుండ మన్మధరావు, కింజరాపు సత్యనారాయణ, పంచిరెడ్డి రామచంద్రరావు , పిరియా వెంకట్రావు, తర్ర బలరాం, తుమ్మనగారి సతీష్, దేవ, బుద్దల నందేష్, డీఈ శ్రీహరి, ఏఈలు సురేష్, శ్యామల రావు, రైతులు పాల్గొన్నారు.

### వరుణుడికి పూజలు



**జలుమూరు, జులై 15 (వార్త):** వర్షాలు కురవాలని కోరుతూ చల్లవానిపేట రైతులు సోమవారం గుంజుమెట్టపై వరద పాయసం చేసి వర్షాలు కురవాలని కోరుతూ వరుణ దేవునికి పూజలు చేశారు. గ్రామ పురోహితులు అక్కాజోష్యుల కృష్ణశర్మ ఆధ్వర్యంలో పూజలు చేయగా, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

### వంశధారకు జలహారతి

**సంతబొమ్మాళి, జులై15 (వార్త):** మండల కేంద్రం సంతబొమ్మాళిలో పరవళ్లు తొక్కుతున్న వంశధార గంగమ్మకు సోమవారం తెలుగుదేశం నాయకులు జలహారతి ఇచ్చారు. పూర్తిగా జంగిల్‌తో నిండిపోయి సాగునీటికి అడ్డంకిగా మారిన వంశధార పిల్ల కాలువలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు పూడికలు తొలగించిన విషయం తెలిసిందే. దీంతో సంతబొమ్మాళి 10ఎల్, 13ఎల్ కాలువలు జలకళతో నిండి ప్రవహిస్తుండడంతో స్థానిక నాయకులు పసుపు కుంకుమ, పూలతో జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ తెలుగుదేశం అధ్యక్షుడు చల్లా జగ్గారావు, మాజీ సర్పంచ్ కుచెట్టి కాంతారావు, అల్లు రమేష్, పప్పు కృష్ణారావు, తంగి రమణ, అప్పన్న, గోపి, లక్ష్మణ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూముల రక్షణకు ఆదివాసీలు పోరుబాట

*** జలుమూరులో భారీ ర్యాలీ * సంఘీభావం తెలిపిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి**




**జలుమూరు, జులై 15 (వార్త):** మాకివలస గ్రామంలో తమ భూములు రక్షించాలని కోరుతూ ఆదివాసీలు పోరుబాట పట్టారు. సోమవారం జలుమూరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆదివాసీల భూములను కాపాడాలని, సాగు భూములకు రక్షణ కల్పించాలని, పట్టాలు మంజూరు చేయాలని నినాదాలు చేశారు. మా భూములు కాజేస్తున్న ఊన సత్యనారాయణ గుప్తా, అతని తమ్ముడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సీబీసీఐడీతో విచారణ జరిపించాలని కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి మాట్లాడుతూ మాకివలసలో ఆదివాసీలు సాగు చేస్తున్న భూములను పెత్తందారులు ఆక్రమించుకునేందుకు చూస్తున్నారన్నారు. వందల ఎకరాల భూములు ఉన్న భూస్వాములకు 1972 ల్యాండ్ సీలింగ్ చట్టం వర్తించదా అని ప్రశ్నించారు. పూర్వం నుంచి ఆదివాసీలు సాగు చేస్తున్న భూముల దోచుకునేందుకు కొందరు పెత్తందారులు తప్పుడు రికార్డులు సృష్టిస్తున్నారన్నారు. ఆదివాసీలకు అండగా ఆదివాసి సంక్షేమ పరిషత్ నిలబడుతుందన్నారు. ఆదివాసీలకు న్యాం జరిగే వరకూ రాజీలేని పోరాటం చేస్తామన్నారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని వాబ యోగి హెచ్చరించారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు వంకల మాధవరావు డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో ఆదివాసీ యువత పాపారావు, ఉత్తరయ్య, సోమశేఖర్, బొమ్మాళి పావని, కళ్యాణి, ప్రసాద్, తదితరులు డిమాండ్ చేశారు.

# చెస్‌లో సత్తా చాటిన సేతు మాధవ్



**సంతబొమ్మాళి, జులై 15 (వార్త):** ఫ్రాన్స్‌లో జరిగిన లాప్లాగ్నే అక్సెషన్ ఇంటర్నేషనల్ కేటగిరీ టోర్నమెంట్‌లో జిల్లాకి చెందిన యేళ్లమహంతి సేతుమాధవ్ ఛాంపియన్‌గా నిలిచాడు. అతను 9 రౌండ్లకు గాను ఏడు రౌండ్లలో గెలిచి రెండు గేమ్‌లు డ్రా చేసుకుని 8 పాయింట్లు సాధించాడు. అలాగే 1000 యూరోస్ అంటే సుమారు లక్షరూపాయల నగదు బహుమతి సాధించాడు. 100 ఇంటర్నేషనల్ ఎల్లో రేటింగ్ పాయింట్లు మెరుగుపర్చుకుని 2000 రేటింగ్ పాయింట్ల జాబితాలోకి చేరాడు. అదే విధంగా మరికొన్ని రోజులు ఫ్రాన్స్‌లోనే ఉండి ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్ తో తిరిగి ఇండియాలో అడుగుపెడతాడని ఆంధ్రా చెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సనపల భీమారావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయం పట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బాగాది కిషోర్ కార్యదర్శి రమేష్, ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.






## భార్యపై భర్త దాడి

**ఇచ్ఛాపురం, జులై15 (వార్త):** పట్టణంలోని మూడియా వీధిలో సుదర్శన శ్రీను, సుదర్శన దుర్గ, ఇద్దరు కుమారులతో కలిసి నివాసం ఉంటున్నారు. భర్త ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్యపై అనుమానంతో భార్యాభర్తల మధ్య తరచూ చిన్న చిన్న గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో ఆదివారం రాత్రి భార్య, భర్తల మధ్య భర్త జీతం విషయంలో వాగ్వాదం చోటుచేసుకుంది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న భర్త భార్యపై ఇంట్లో ఉన్న కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితురాలికి స్థానిక సిహెచ్‌సిలో చికిత్స అందించి మెరుగైన చికిత్స కొరకు బరంపూర్‌నకు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి బాగుందని పోలీసులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు టౌన్ ఏ ఎస్ ఐ గోపాలకృష్ణ కేసు నమోదు చేశారు.

## నౌపడ పీహెచ్‌సీ స్వీపర్‌పై ఫిర్యాదులు

**సంతబొమ్మాళి/శ్రీకాకుళం, జులై 15(వార్త):** నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్‌హెచ్‌ఎం అవుట్ సోర్సింగ్ స్టాఫ్ (స్వీపర్) బొమ్మాళి కొండయ్య పీహెచ్సీలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది ఆశా కార్యకర్తలకు గత కొద్ది కాలంగా ఇబ్బందులు పెడుతున్నాడని, సోమవారం తాగి అసభ్యకరంగా వర్తించాడని ఇజ్జువరం పంచాయితీలో ఆశ కార్యకర్తగా పనిచేస్తున్న టి.ఊర్వశి నౌపడ వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో ఇతర మహిళా సిబ్బందితో కూడా అసభ్యకరంగా ప్రవర్తించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో వైద్య సిబ్బంది కొండయ్యపై డీఎంఅండ్‌హెచ్‌వోకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## వడ్డితాండ్ర వీఆర్వోపై 'మీ కోసం'లో ఫిర్యాదు

**సంతబొమ్మాళి, జులై 15 (వార్త):** అక్రమాలకు పాల్పడుతూ రికార్డులు తారుమారు చేస్తున్న వడ్డితాండ్ర సచివాలయ వీఆర్‌వో కామేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని వడ్డితాండ్ర పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన సాహుకారి జోగారావు 'మీ కోసం'లో సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వడ్డితాండ్ర రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 6/7సిలో జోగారావుకు 13సెంట్లు భూమి ఉండగా తొమ్మిది సెంట్లు మింగేసి నాలుగు సెంట్లు మాత్రమే చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంపై గతంలో 'స్పందన'లో పరుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని, ఈసారికైనా 'మీకోసం' ద్వారా జిల్లా ఉన్నతాధికారులు సమస్య పరిష్కరించి న్యాయం చేయకపోతే నిరాహార దీక్ష, ఆత్మహత్యలే గతి అని ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 1-బి అడంగల్ ఇవ్వవలసిందని తహసీల్దారు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వీఆర్వో కామేశ్వరరావుపై అధికారుల ఆదేశాలు బేఖాతర్ చేస్తూ సమస్య పరిష్కరించలేదని ఫిర్యాదు ద్వారా జోగారావు తెలిపారు. అంతేకాకుండా గతంలో 'స్పందన'లో ఇస్తున్న ఫిర్యాదులు గడువు తేదీ ముగిసే సరికి కుటుంబ తగాదాలు అంటూ తప్పుడు నివేదికలు పంపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీఆర్వోపై చర్యలు తీసుకొని 1- బి, అడంగల్, పాస్ బుక్ మంజూరు చేయాలన్నారు.

## హతుడు కుటుంబానికి ఆర్థిక సాయం

**ఇచ్ఛాపురం, జులై 15 (వార్త):** గత నెల 30న ఒడిశాలోని సున్నాపురం బీచ్‌లో జరిగిన గొడవలో కేదారిపురం గ్రామానికి చెందిన ఆశి బాలు అనే యువకుడు హత్యకు గురై మృతి చెందాడు. కుమారుడు మృతితో తల్లి ఒంటరిగా అనాథలా మారింది. తల్లి సావిత్రమ్మకు కేదారీపురం గల్ఫ్ ఫౌండేషన్ సభ్యులు రూ.41,100 ఆర్థిక సహాయం చేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ప్రియాగ్రహారంలో గరిమెళ్ల జయంతి



**పోలాకి/జలుమూరు, జులై15 (వార్త):** పోలాకి మండలం ప్రియాగ్రహా రంలో సోమవారం గరిమెళ్ల ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో గరిమెళ్ల 131వ జయంతి వేడుకలు నిర్వహించారు. గరిమెళ్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరిమిళ్ల జీవిత విశేషాలను వక్తలు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ గరిమెళ్ల జీవిత చరిత్రను చదవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కేఏఎన్ భుక్త, కార్యదర్శి బాడన రాజు, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీతోనే యాదవుల సంక్షేమం

**జలుమూరు, జులై15 (వార్త):** యాదవుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని యాదవ సాధికార జిల్లా కన్వీనర్ ఇప్పిలి జగదీశ్వరరావు అన్నారు. టెక్కలిపాడు నిర్వహించిన సమావేశం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ యాదవ సంఘ అధ్యక్షుడిగా అసిరినాయుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొమ్మాళి బలరాం, నాలుగు మండలాల కన్వీనర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆదర్శ క్లబ్‌గా తీర్చిదిద్దుతా




**నరసన్నపేట/జలుమూరు, జులై15 (వార్త):** నరసన్నపేట మిలీనియం లయన్స్ క్లబ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని క్లబ్ నూతన అధ్యక్షుడు రమణ సాహు అన్నారు. నరసన్నపేటలోని ఓ కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో రమణ సాహును క్లబ్ సభ్యులు అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. పూర్వ అధ్యక్షుడు సదాశివుని కృష్ణ ఈ బాధ్యతలను సాహుకి అప్పగించారు. ఎన్నికల అధికారులుగా వర్మ, సుబ్బారాజులు వ్యవహరించారు.

## ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి




**మందస, జులై15 (వార్త):** మహిళల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు కోరారు. మండలంలోని పెట్టువ గ్రామంలో పీఎం జన్మన్, పీవీటీజీ వీడీకే సభ్యులకు ఈఏపీ, ఈడీపీపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం గొడబ ప్రసాదరావు మాట్లాడుతూ వీడీకే సభ్యులందరూ ఈఏపీ, ఈడీపీ సర్వేలో ఆధార్, వ్యక్తిగత ఖాతా, ఫోటోలు మొత్తం సమాచారాన్ని సర్వేలో నమోదు చేసుకోవాలన్నారు. పీఎం జన్ మన్ టూల్ కిట్స పరిశీలించి, వీడీవీకే, ఓబీలకు సూచనలు, సలహాలు అందించారు. సభ్యులకు అందించిన పిండి మిల్లును చక్కగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు కిషోర్, గణపతి, కూర్మారావు, వీడీవీకే ఓబీ భారతి, సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**మందస, జులై15 (వార్త):** అన్నదాతకు అన్ని వేళలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన అన్నారు. మందస మండలంలోని బాలిగాం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎరువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ప్రభుత్వ హయాంలో మంచి జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ పావని, వెల్ఫేర్ అసిస్టెంట్ గంటా పాపారావు, భావన ఢిల్లేశ్వరరావు, గున్న విక్రం, గున్న రఘుపతి, పందిరి రామారావు, పందిరి శ్రీనివాస్, గున్న ప్రశాంత్, జయరాం, చమళ్ల యోగి తదితరులు పాల్గొన్నారు.



# జై జగన్నాథ్

*** ముగిసిన జగన్నాథ రథయాత్ర * తొమ్మిది రోజులు పాటు వివిధ అవతారాల్లో స్వామి దర్శనం**



**శ్రీకాకుళం, జులై 15 (వార్త):** జగన్నాథ స్వామి మారు రథయాత్ర సోమవారం నిర్వహించారు. జై జగన్నాథ నామస్మరణతో జిల్లా మార్మోగింది. ఈనెల 7న ప్రారంభమైన జగన్నాథ స్వామి రథయాత్ర సోమవారం ముగిసింది. తొమ్మిది రోజులు పాటు తొమ్మిది అవతారాల్లో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని రైతుబజారు సమీపంలోని ఇల్లిసిపురంలో ఉన్న గుండిచా మందిరంలో ఉన్న జగన్నాథ, బలభద్ర, సుభద్ర దేవి మూలవిరాట్టులను సోమవారం సాయంత్రం ప్రధాన అర్చకుడు సుభాష్ పండా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి విగ్రహాలను రథంపైకి ఎక్కించి బొందిలీపురంలోని జగన్నాథ మఠం వరకూ ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

### జగన్నాథ స్వామికి పూజలు



**హిరమండలం, జులై 15 (వార్త):** జయహో...జగన్నాధా...అంటూ భక్తుల నినాదాలతో హిరమండలం మండల కేంద్రం మారుమోగింది. జగన్నాథ స్వాములను గుండిచా మందిరం నుంచి రథంపై అలికాం-బత్తిలి ప్రధాన రహదారిపై అంధవరపు వీధి వరకు రథయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకుని స్వాములను ఆలయంలోకి తిరిగి ప్రవేశించారు. ఈ మేరకు ఆలయ అర్చకులు సురేష్ పాడి, శ్రీనివాస్ పాడీలు జగన్నాథ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. చుట్టు పక్క గ్రామానికి చెందిన భక్తులు చేరుకుని జగన్నాధుడికి



పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పి.ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

### ముగిసిన రథయాత్ర



**జలుమూరు, జులై 15 (వార్త):** బైరాగిపేట గ్రామంలో జగన్నాథ స్వామి మారు రథయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రభాకరరావు ఆధ్వర్యంలో రథయాత్ర ఉత్సవాలు జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సతీమణి సుగుణమ్మతో కలిసి స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం రథాన్ని లాగారు. ఆలయ అర్చకులు సీతారాం మోహంతి దాస్ ఆధ్వర్యంలో మారు రథయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు, సతీమణి విజయలక్ష్మి, మర్రివలస సర్పంచ్ బగ్గు గోవింద, శ్రీముఖలింగం మాజీ సర్పంచ్ తర్ర బలరాం, శ్రీ ముఖలింగం సేవా సమితి అధ్యక్షుడు వెంకటరమణ దాస్, కరకవలస మాజీ సర్పంచ్ పొన్నాడ దాల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే జలుమూరు మండల కేంద్రంలోని గుండిచా మందిరంలో ఉన్న జగన్నాథ స్వామిని సోమవారం భక్తులు పూజలు చేశారు. అర్చకులు వైద్య భూషణ భానోజీరావు స్వామి వారికి పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### జగన్నాధుని.. మారు రథయాత్ర



**ఇచ్ఛాపురం, జులై 15 (వార్త):** జగ న్నాథ స్వామి రథయాత్ర ముగింపు ఉత్సవం సోమవారం ఘనంగా జరిగింది. దాసన్నపేట మెయిన్ రోడ్డుపై గల ఇంద్రజిమునం నుండి పెద్ద జగన్నాథ స్వామి ఆలయం వరకు రథయాత్ర కొనసాగింది. ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. రక్త కన్నకి చెందిన చిడిపోతు బాలాజీ, మట్ట కూర్మయ్య లు నేస్తరికలు చేపట్టారు.



## స్కాలర్‌షిప్‌లు పంపిణీ

**ఆమదాలవలస, జులై15 (వార్త):** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీలక్ష్మీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కూన రవికుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా 2023- 24 విద్యాసంవత్సరానికి గాను ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభ పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ స్కాలర్ షిప్‌లు పంపిణీ చేశారు. ఆమదాలవలస మండలంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం 14 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. త్వరలో అన్నాక్యాంటీన్‌లను ప్రారంభించనున్నందున ఆమదాలవలసలో ఏర్పాట్లు పరిశీలించారు. అన్నా క్యాంటీన్లో ఉండవలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్లు ఆగస్టు 15 నుంచి ప్రారంభించనుందని కూన రవికుమార్ తెలిపారు. ఆయన వెంట అప్పలనాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సాగునీటిని సక్రమంగా వినియోగించుకోండి

**హిరమండలం, జులై 15 (వార్త):** ఖరీఫ్ సీజన్‌లో కాలువల ద్వారా విడుదల చేస్తున్న సాగునీటిని రైతులు సక్రమంగా సద్వినియోగించుకోవాలని గొట్టాబ్యారేజి కంట్రోల్ కార్యాలయ విభాగం డీఈఈ ఎం.రంగనాయకులు సూచించారు. సోమవారం దుర్భలాపురం గ్రామం వద్ద కుడి ప్రధాన కాలువ నుంచి సాగునీటిని విడుదల చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల కాలువ నుంచి విడుదల చేసిన సాగునీటిని రైతులు పొదుపుగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. కుడి కాలువ ద్వారా 7మండలాలకు 80వేల ఎకరాలకు సాగునీటిని అందజేస్తున్నామని, ఇటీవల కుడి కాలువ పరిధిలో పూడిక తీత చేపట్టడంతో నీరు విడుదల ఆలస్యమైందన్నారు. ఎడమ ప్రధాన కాలువ ద్వారా 1165 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 125 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ,క్రమేపి నీటి విడుదలను మరింత పెంచుతామన్నారు. నదిలోకి 1100 క్యూసెక్కుల నీరు చేరుతుందన్నారు.



జాతీయ

వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం






జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర వ్యవసాయ, కో ఆపరేషన్ మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్ అండ్ ఫిషరీస్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడును నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పలు అంశాలపై మంత్రితో కలిసి చర్చించారు. అలాగే జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానాను ఎస్పీ మహేశ్వరరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.



# జిల్లా ఎస్పీగా మహేశ్వరరెడ్డి...

# బాధ్యతల స్వీకరణ

శ్రీకాకుళం ఎస్పీగా కేవీ మహేశ్వరరెడ్డి సోమవారం ఉదయం 12.20 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆయన కార్యాలయ ఆవరణలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి జిల్లా పోలీసు అధికారులు పుష్పగుచ్ఛమందించి ఆహ్వానం పలికారు.

## గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం

### ఎస్పీ మహేశ్వరరెడ్డి

**శ్రీకాకుళం క్రైం, జులై 15 (వార్త):** జిల్లాలో గంజాయి విక్రయాలు, తరలింపుపై ఉక్కుపాదం మోపుతామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించేందుకు తగు చర్యలు చేపడతామన్నారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా స్థితిగతులపై ఇక్కడి పోలీసు అధికారులతో చర్చిస్తానని, ఆ తర్వాత ఏం చేయాలన్న దానిపై ఒక ప్రణాళిక ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ఎవరికైనా ఎటువంటి సమస్యలున్నా తమను ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించాలని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే తక్షణం పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని ఎస్పీ తెలిపారు.





## ఆదిత్యుని సన్నిధిలో మహేశ్వరుడు..

ఎస్పీ మహేశ్వరరెడ్డి అరసవల్లి సూర్యనారాయణస్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం అనివెట్టి మండపంలో ఎస్పీకి ఆలయ అర్చకుడు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో ఎస్.చంద్రశేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం 1 టౌన్ సిఐ ఎల్ ఎస్ నాయుడు, 2 టౌన్ సిఐ ఉమామహేశ్వరరావు, ట్రాఫిక్ సిఐ అవతారం, 1టౌన్ ఎస్ఐలు నక్క రామకృష్ణ, పి.కామేశ్వరరావు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.













## రైతు కుటుంబం నుంచి ఐపీఎస్ వరకూ..



ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్వస్థలం అన్నమయ్య జిల్లా (అప్పటి కడప జిల్లా) లక్కిరెడ్డిపల్లి మండలం పందిళ్లపల్లి గ్రామం. సామాన్య రైతు కుటుంబంలో 1991 ఏప్రిల్ 10వ తేదీన జన్మించిన మహేశ్వరరెడ్డి అంచెలంచెలుగా ఎదిగారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం ముగిశాక ఉస్మానియా యూనివర్సిటీ అఫ్ ఇం జినీరింగ్లో బీఈ (సీఎస్ఈ) చేశారు. ఆ తర్వాత ఐఐటీ ముంబైలో ఎంటెక్ సీఎస్ఈ చేశారు. ఆ తర్వాత మూడున్నరేళ్లు సాఫ్ట్వేర్ ఇండస్ట్రీలో ఉద్యోగం చేశారు. సివిల్ సర్వీసుపై ఆసక్తితో సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని వదిలేసి, ఆంత్రోపాలజీ సబ్జెక్ట్ ఆప్షనల్గా తీసుకుని సివిల్స్కు ప్రిపేరయ్యారు. 2018 సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్లో 126వ ర్యాంకు సాధించారు. 2019 ఆగస్టు 26వ తేదీన ఇండియన్ పోలీసు సర్వీసులో చేరారు. హైదరాబాద్ నేషనల్ పోలీసు అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్నారు. 72వ శిక్షణ బ్యాచ్ తెలుగు రాష్ట్రాల నుంచి ఏడుగురు ఉండగా. అందులో నలుగురిని ఆంధ్రప్రదేశ్కు, ముగ్గురిని తెలంగాణకు కేటాయించారు. అందులో కడపకు చెందిన కేవీ మహేశ్వరరెడ్డిని సొంత రాష్ట్రానికి కేటాయించడం విశేషం. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత మహేశ్వరరెడ్డి చిత్తూరు ఏఎస్పీగా పనిచేశారు. ఆ తర్వాత రంపచోడవరం ఓఎస్డీగా నియమితులయ్యారు. అక్కడి నుంచి తాజా బదిలీల్లో జిల్లా ఎస్పీగా శ్రీకాకుళం వచ్చారు. తొలిసారి ఎస్పీగా శ్రీకాకుళం జిల్లా నుంచే ప్రస్థానం ప్రారంభం కానుంది. రంపచోడవరంలో ఓస్డీగా ఉన్న సమయంలో పోలీసు బలగాలకు ఉత్తమ శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు.


Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# ట్రాఫిక్.. గాలికొదిలేసారు!








ఆమదాలవలస, జూలై 15 (వార్త): అసలే ఇరకాటం.. రహదారి పైనే వ్యాపారాలు, పార్కింగ్.. రోజూ వేల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలకు అవస్థలు.. పట్టించుకోని పోలీసులు, పురపాలక సంఘం అధికారులు.. ఇదీ జిల్లా ప్రధాన రైలు నిలయం(శ్రీకాకుళం రోడ్ ) ఉన్న ఆమదాలవలస పట్టణం దుస్థితి. ఆమదాలవలస పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకీ పెరిగిపోతుంది. దీంతో పట్టణ ప్రజలు, ప్రయాణీకులు, వాహన చోదకులు నిత్యం అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను సమన్వయంగా పరిష్కరించవలసిన పోలీస్, పురపాలక సంఘం అధికారులు సమస్యను గాలికొదిలేయడంతో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని వారంతా చెబుతున్నారు.

**ఫుటపాత్ ఆక్రమణ :** ఆమదాలవలస పట్టణంలో ఫుటపాత్ పూర్తిగా ఆక్రమణకు గురైంది. దీంతో పాదచారులు ప్రధాన రహదారి పై నడవవలసి వస్తుంది. దీని వల్ల పాదచారులు వాహన ప్రమాదాలకు గురవుతున్నామని చెబుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించవలసిన పురపాలక సంఘం సిబ్బంది ఆక్రమణ దారుల వద్ద మామూళ్లు వసూలు చేస్తుండడంతో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికయినా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

**రహదారిపైనే వ్యాపారం:** ఆమదాలవలస పట్టణ ప్రధాన రహదారిలో అత్యంత రద్దీగా ఉండే రైలు నిలయం ప్రాంతం సమీపంలో రహదారి పైనే పెద్ద ఎత్తున పలువురు వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో ఒక్క బస్సు ఆగినా పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోతుంది. దీని వలన ప్రతి నిత్యం అవస్థలు తప్పడం లేదు. రహదారిపై వ్యాపారాలు సాగిస్తున్నవారిని ట్రాఫిక్ రద్దీ లేని ప్రాంతాలకు తరలించాలి. అయితే సమస్యను పరిష్కరిం చవలసిన పోలీసులు వ్యాపారుల వద్ద మామూలు వసూలు చేస్తూ చూసి చూడనట్లు వ్యవహరించడంతో సమస్య మరింత ఎక్కువవుతుందని ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నామని చెబుతున్నారు.

**సమన్వయం అవసరం:**


ఆమదాలవలస పట్టణ ప్రధాన రహదారి పై వన్ వే కూడలితో పాటు రైలు నిలయం, స్టేట్ బ్యాంక్, గాంధీ విగ్రహం కూడలి ప్రాంతాలలో నిత్యం ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుంది..

ఈ సమస్యను పరిష్కహరించాలంటే పోలీసులు, పురపాలక సంఘం అధికారులు సమన్వయంగా పనిచేయాలి. ఫుటపాత్ ఆక్రమణలను పురపాలక సంఘం అధికారులు తొలగించాలి. రహదారి పై వ్యాపారాలు సాగిస్తున్నవారిని ట్రాఫిక్ రద్దీ లేని ప్రాంతాలకు పోలీస్ అధికారులు తరలించ వలసి ఉంది. కాబట్టి ఇప్పటికయినా వారు ట్రాఫిక్ సమస్య పై స్పందించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## 1986-87 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



శ్రీకాకుళం టౌన్ జూలై 15, (వార్త): శ్రీకాకుళం నగరంలోని 1986-87 పూర్వ విద్యార్థులు అందరూ ఎంతో ఆప్యాయంగా కలిసి ఒకరితో ఒకరు కలిసి తమ పాత రోజులను సోమవారం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో గుర్తు చేసుకున్నారు. ముందుగా అందరూ పరిచయం చేసుకొని, వారి కుటుంబ విషయాలు, ఏ ఊర్లలో సెటిల్ అయ్యారో, ఏ జాబులు చేస్తున్నారో ముందుగా పరిచయం చేసుకున్నారు. 1986-87 బ్యాచ్‌కు గుర్తుగా అందరూ కలిసి ఆనందంగా ఒక కేకును కట్ చేసారు. ఎక్కడెక్కడో సెటిల్ అయినవారు కూడా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం కలిగించిందని అందరూ తెలిపారు. కార్యక్రమంలో అందరూ యువకులుగా మారి కార్యక్రమం ప్రారంభం నుండి కార్యక్రమం చివరివరకు డాన్సులు వేస్తూ, చిందులు వేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా వాట్సాప్ గ్రూపు ద్వారా అందరి ఫోన్ నెంబర్లు సేకరించి గ్రూపుగా కలిపి ఇంతటి కార్యక్రమం చేసిన జి.వాసుదేవ రావుకు, చందుకు, బ్యాచ్‌లో పి.హెచ్‌డి పొందిన ఆదిత్యశాస్త్రికు సన్మానం జరిపి అభినందనలు తెలిపారు. అలాగే గ్రూపు సభ్యులు కష్టాలలో ఎవరైనా వుంటే వారికి ఒక ఫండ్ ఏర్పాటు చేసి వారికి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రుద్ర కోటేశ్వరరావు రూ.50,000/- ఫండ్‌గా గొప్ప మనస్సుతో ప్రకటించారు. ఈ కార్యక్రమానికి గిడతూరి వెంకటేష్ ముఖ్య పాత్ర పోషించగా, లబ్బ.శ్రీను, సాహు, రమేష్, చంటి, రుద్ర కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, పి. గోవింద్, దిలీప్ తదితర మిత్రబృందం సహాయ సహకారాలు చేసారు.



## పండగల కోసం వచ్చి పరలోకాలకు..

**ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న పౌల్ట్రీ వ్యాన్**
**రక్త శిక్తమైన రహదారి**
**మృత్యు ఘోషలో తండ్యామ్ గ్రామం**
**బోరున విలపిస్తున్న తల్లిదండ్రులు**







పొందూరు జూలై 15 (వార్త): అల్లారు ముద్దుగా పెంచి పోషించి పెద్ద వాళ్ళను చేసి వాళ్ళు ప్రయోజకులు అయితే తమ కష్టాలు తీరి మా శేష జీవితం సుఖంగా బ్రతికేస్తాము. అని కలలు కంటున్న తల్లి తండ్రులకు సమాజంలో దిగ్బ్రాంతి కలిగించే వాహన ప్రమాదాలు నిండు కుటుంబాలను గుప్పెడు ఆశ తో జీవిస్తున్న తల్లి తండ్రుల ఆశలను అడి ఆశలు చేస్తున్నాయి. ఇటువంటి సంఘటనే పొందూరు గ్రామం లో చోటుసేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తండ్యం గ్రామంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన కాకర్ల దుర్గాప్రసాద్ (26).అనేవ్యక్తి డిగ్రీ చదువుకొని కుటుంబ పోషణ కష్టం కావడంతో విజయవాడ లో డ్రైవర్ గా పని చేసుకొని తన కుటుంబాన్ని పోషించు కు%శీ%టు న్నాడు. తమ గ్రామం లో అమ్మవారి వారం పండగలు జరుగుతున్నాయి. రమ్మని తల్లి తండ్రులు చెప్పడం తో అక్కడ సెలవు పెట్టుకొని తండ్యామ్ గ్రామానికి రావడం తో అతని తల్లి కొండమ్మ,తండ్రి కృష్ణారావు,లు ఆనందం తో పొంగిపోతున్న సమయం లో మృతుడు దుర్గాప్రసాద్, చిన్నారావు లును పొందూరు మార్కెట్ కి వెళ్లి సామాన్లు తెమ్మని ఆ తల్లి తండ్రులు పంపించడం తో వాళ్ళు ద్విచక్ర వాహనం పై పొందూరు కాలేజీ రోడ్ లోకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న పౌల్ట్రీ వాహనం బలంగా ఢీకొనడంతో దుర్గాప్రసాద్ రోడ్ పై పడిపోయాడు. అతని తలపై వెనుక చక్రాలు వెళ్లిపోవడం తో తల నుజ్జు నుజ్జు అయిపోయింది. అక్కడ ఎవరూ లేకపోవడంతో వ్యాన్ డ్రైవర్ వ్యాన్ తో వెళ్లిపోయేందుకు ప్రయత్నించడం స్థానికులు గమినించి పోలీసులకు సమాచారం అందించడం తో పోలీస్ లు వ్యాన్ డ్రైవర్ ని పట్టుకొని పొందూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం దుర్గాప్రసాద్ తల్లి తండ్రులకు పోలీసులు సమాచారం ఇవ్వడం తో ఈ వార్త విన్న తల్లితండ్రులు బోరున విలపిస్తూ సంఘటణ స్థలానికి చేరుకున్నారు. దుర్గాప్రసాద్ తండ్రి కృష్ణారావు చేనేత వృత్తి చేస్తూ కుమారుడుని కంటికి రెప్పలా కాపాడుకున్న కుమారుడు కానరాని లోకాలకు వెళ్లిపోయాడాంటూ ఆ తండ్రి గోష అందరిని కంట తడి పెట్టించింది. వెనుక కూర్చున్న చిన్నారావు కు చెయ్యి విరిగడం తో అతడిని పొందూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి కి తరలించారు.తల్లి తండ్రులు ఇచ్చిన పిర్యాదు మేరకు పొందూరు ఎస్ ఐ వెంకటరావు కేసు నమోదు చేసి ధర్యాప్తు సేస్తున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# 'జనసేన' సేవకుడు దుర్యోధన రెడ్డి



**రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సేవలు**
**పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న శ్రామికుడు**
**నిరంతరం ప్రజల్లో సేవా కార్యక్రమాలు**
**ప్రతిపక్షంలో ప్రజల గొంతుకుగా నిలిచిన తిప్పన**
**ఇప్పటివరకు 12 రక్తదాన శిబిరాలు నిర్వహణ**
**మరో 11 మెగా వైద్య శిబిరాలు నిర్వహణ**
**అంతే కాదు తాను కూడా 12 సార్లు రక్తదానం**
**ప్రజా సమస్యలపై నిత్యం అలు పెరగని పోరాటం**
**నామినేటెడ్ పదవికి అర్హులైన అసలైన వారసుడు**



ఇచ్చాపురం, జూలై 15 (వార్త): తిప్పన దుర్యోధన రెడ్డి బహుశా ఈ పేరు తెలియని వారు నియోజకవర్గంలో ఉండకపోవచ్చు, జనసేన పార్టీలో ఆయన అలుపెరగని శ్రామికుడు, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే సైనికుడు, జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆశయాలకు నిజమైన వారసుడు. ఆయనే తిప్పన దుర్యోధను రెడ్డి .జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా పనిచేస్తున్నారు. దశాబ్ద కాలం క్రితం పార్టీలో చేరారు మండలం సరిహద్దు ముచ్చిన్ద్ర పంచాయతీ బేనుగాని పేట గ్రామానికి చెందిన దుర్యోధన రెడ్డి గతంలో విదేశాల్లో పనిచేసేవారు .అనంతరం పార్టీకి సేవ చేయాలనే ఉద్దేశంతో జనసేన పార్టీలో చేరారు.

అక్కడి నుంచి నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ ఇచ్చిన పిలుపును అందుకొని ప్రతి కార్యక్రమం చేపడుతూ వస్తున్నారు. తోటి జనసైనికుల సహకారంతో పనిచేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. గత ప్రభుత్వంలోహయాంలో ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన పోలీస్ కేసులు నమోదైన వెనకడుగు వెయ్యలేదు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజలతో మమేకమై ఉంటున్నారు .ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో మండలంలో ఇప్పటివరకు 12 మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు.తాను కూడా 12 సార్లు రక్తదానం చేశారు. మెడి కవర్ ఆసుపత్రి సౌజన్యం తో11 మెగా వైద్య శిబిరాలను కూడా నిర్వహించారు.చీకటి రోడ్డు ను ఐదేళ్లు ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో జనసైనికుల సాయంతో రోడ్లపై గుంతలను పూడ్చారు. పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టి వేధించినప్పటికీ జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోరాటాలు తో ప్రయత్నించారు. పార్టీ కార్యక్రమాలకు సేవా కార్యక్రమాలకు తన సొంత డబ్బుల్ని ఖర్చుపెట్టడానికి ప్రయత్నించేవారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు ముందుకు రాని పరిస్థితుల్లో కూడా తన భార్య నేలవేణి రెడ్డిని జడ్పిటిసిగా బరిలో నిలిపి సుమారు 3600 ఓట్లు సాధించారు. తన సోదరుడు చందు రెడ్డి ని సర్పంచ్ గా నిలిపారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమిగా ఏర్పడి తెలుగుదేశం అభ్యర్థి బరిలో నిలిచినప్పటికీ ఎమ్మెల్యేగా అశోక్ గెలుపు నకు ఎంపీగా రామ్ మోహన్ నాయుడుగెలుపు నకు తన స్థాయి మేరకు కష్టపడి పనిచేశారు.సాయం లో ముందుండి చేసేవారు. ఆపదలో ముందున నిలబడే వారు. పోరాటంలో సైతం జన సైనికులకు అండగా నిలబడ్డారు. పార్టీ ఆయన సేవలను మొదటిలోనే గుర్తించి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా భాధ్యతలు అప్పగించింది. కుటుంబ సభ్యులు మొత్తం పార్టీ కోసమే పనిచేయడం విశేషం. అంతేకాదు సరిహద్దు ఒరిస్సా రొంప గ్రామంలో కూడా పవన్ కళ్యాణ్ అభిమానులు తో రక్తదానశిబిరం నిర్వహించారు. నిరుపేద జన సైనికుల కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకొని అండగా నిలిచారు. కోవిడ్ సమయంలో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కూడా పాల్గొని నిర్వహణ చేపట్టేవారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో ఆ పార్టీ నాయకులు పదవులు ఆశిస్తున్నారు. ఒకవేళ ఇచ్చాపురం నియోజకవర్గానికి నామినేటెడ్ పదవి కేటాయిస్తే అందుకు తగ్గ అర్హుడు దుర్యోధన రెడ్డి ని పార్టీ నామినేటెడ్ పదవిలో నియమిస్తుందని ఆయన అభిమానులు కార్యకర్తలు ఆశిస్తున్నారు.

జనసేన















